కేసీఆర్‌తోనే రైతు సంక్షేమం

తొర్తి ప్రచార సభలో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

- ఆయన ఏం చేసినా ప్రజల కోసమే చేస్తారు..
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు..చిమ్మ చీకట్లే
- నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా..
- మరోసారి దీవించండి.. అండగా ఉంటా..
- బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల
- వేల్పూర్, ఏర్గట్ల, మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల్లో ఎన్నికల ప్రచారం

వేల్పూర్/ మోర్తాడ్/ ఏర్గట్ల/ కమ్మర్‌పల్లి, నవంబర్ 22 : సీఎం కేసీఆర్‌తోనే రైతు సంక్షేమం సాధ్యమని బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ చేసే ఏ పనైనా ప్రజల సంక్షేమం కోసమే ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం ఆయన వేల్పూర్ మండలం హనుమాన్‌నగర్, రామన్నపేట్, మోర్తాడ్ మండలం దొన్కల్ శివారులోని సంతోష్‌నగర్ కాలనీ, వడ్యాట్, ఏర్గట్ల మండలం తొర్తి, కమ్మర్‌పల్లి మండలంలోని ఆర్ఆర్‌నగర్, హాసాకొత్తూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ..తొర్తి గ్రామంలో ప్రతి వీధిలో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. సాగు నీటికోసం పెద్ద వాగుపై చెక్‌డ్యాం నిర్మించామన్నారు. కేసీఆర్ ప్రకటించిన పార్టీ మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. తాను గెలిచిన తరువాత సంక్షేమ పథకాలు ప్రజలకు అందకపోతే ఐదేండ్ల తర్వాత ఎన్నికల ప్రచారానికి తొర్తి గ్రామానికి రానివ్వొద్దన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంటు కట్ అయి చీకటి రోజులు వస్తాయన్నారు. మూడు గంటల కరెంట్, పది హెచ్‌పీ మోటర్లతో రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. మళ్లీ రాత్రి పూట పంటలకు నీళ్లు పారియ్యడానికి తోట ల్లోకి వెళ్లి కాల్వల్లో కాళ్లు పెట్టి పడుకునే రోజులు వస్తాయని గుర్తుచేశారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్క రూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఏర్గట్ల గ్రామానికి చెందిన అంబేద్కర్ యూత్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులతోపాటు పలువురు మహిళలు మంత్రి వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

కాంగ్రెస్ రంగుల ప్రపంచాన్ని నమ్మకండి

ఓట్ల కోసం కాంగ్రెస్ చూపిస్తున్న రంగుల ప్రపంచాన్ని నమ్మవద్దని మంత్రి వేముల సూచించారు. ఎన్నికలురాగానే ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెబుతున్నదన్నారు.అలవికాని హామీలతో మ్యానిఫెస్టో తెచ్చి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. బీజేపీ సైతం అదేమాదిరిగా మాయ మాటలు చెబుతున్నదని విమర్శించారు. ఈ రెండు పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ సంక్షేమ పథకాలు లేవన్నారు. అక్కడ అమలుచేయని వారు కానీ ఇక్కడికి వచ్చి చేస్తామంటే వారి మాటలు అబద్ధాలని స్పష్టమతుందన్నారు. రుణ మాఫీని ఆపిందే కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. మహా అంటే మూడో తేదీవరకు ఆపుతారని, ఆ తర్వాత రుణమాఫీ జరిగి పోతుందన్నారు. ఈ ఎన్నికలు సీఎం ఎవరుండాలి..ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి బాగా పనిచేశారో అని ఆలోచించి ఓటు వేసే ఎన్నికలని పేర్కొన్నారు.బాల్కొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

రామన్నపేట్‌లో వేముల ప్రసంగాన్ని వింటున్న గ్రామస్తులు

వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

వేములకు మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న వేల్పూర్‌లోని కేసీఆర్ కాలనీవాసులు

వేల్పూర్, నవంబర్ 22 : ముప్కాల్ మండలం నల్లూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువజన సభ్యులు, భీమ్‌గల్ మండలం బెజ్జొరా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు మూడెడ్ల లింబాద్రి, మాజీ వార్డు మెంబర్ వాసవి, ముచ్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముత్యాల గంగాధర్, వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామానికి చెందిన లౌలి ఫ్రెండ్స్ యూత్, పవర్ యూత్ సభ్యులు మంత్రి వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన కేసీఆర్ కాలనీ (2 బీహెచ్‌కె)వాసులు, వెంకటాపూర్‌కు చెందిన జక్కుల, ధన రెక్కల యాదవ సంఘం సభ్యులు వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈమేరకు వేల్పూర్‌లో వేములకు తీర్మాన పత్రాలను బుధవారం అందజేశారు.

గడప గడపకూ బీఆర్ఎస్

ముప్కాల్, నవంబర్ 22: బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహిస్తున్నారు. ముప్కాల్ మండలంలోని నల్లూర్, నాగంపేట్, రెంజర్ల, వేంపల్లి, వెంచిర్యాల్ గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. వేములను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందించారు.ప్రచారంలో వేంపల్లి ఉప సర్పంచ్ జక్క గంగాధర్ బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్, నవంబర్ 22: మోర్తాడ్‌లో వేముల ప్రశాంత్‌రెడ్డి తరపున బీఆర్ఎస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన మంత్రి వేములను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ ధరణి, ఆనంద్, జేసీ గంగారెడ్డి, చిన్నరాజేశ్వర్, సత్యనారాయణ, దడివె నవీన్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో మంత్రి సతీమణి ప్రచారం

కమ్మర్‌పల్లి, నవంబర్ 22 : కమ్మర్‌పల్లిలో మంత్రి వేముల సతీమణి నీరజారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి వేములను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ లోలపు గౌతమి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో ప్రచారం చేస్తున్న వేముల సతీమణి నీరజారెడ్డి

ముప్కాల్ మండలం వేంపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రశాంత్‌రెడ్డి గెలవాలని కోరుతూ యువకుల పాదయాత్ర

లింబాద్రిగుట్ట వరకు పాదయాత్రగా బయల్దేరుతున్న భీమ్‌గల్ పట్టణానికి చెందిన యువకులు

భీమ్‌గల్, నవంబర్ 22: బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలోని 5, 6 వార్డుల్లోని 164, 165 బూత్‌లకు చెందిన సుమారు 200 మంది యువకులు లింబాద్రిగుట్టకు బుధవారం పాదయాత్రగా వెళ్లారు. దారి పొడవునా ప్రశాంత్‌రెడ్డి జిందాబాద్ కారు గుర్తుకు ఓటు వేయాలనే నినాదాలు చేశారు. కొండపైకి చేరుకున్న యూత్ సభ్యులు శ్రీలక్ష్మీ నరసింహుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. వేముల ప్రశాంత్‌రెడ్డికి మూడోసారి విజయం అందించి ఆశీర్వదించాలని స్వామివారిని వేడుకున్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పోచంపాడ్ విద్యార్థులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మెండోరా, నవంబర్ 22 : మండలంలోని పోచంపాడ్ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు సంజీవ్ తెలిపారు. నిజామాబాద్‌లోని కలెక్టర్ గ్రౌండ్‌లో ఉమ్మడి జిల్లా బాలుర (అండర్ -19) ఖోఖో పోటీలు నిర్వహించగా.. పోచంపాడ్ గురుకుల కళాశాలకు చెందిన అరవింద్, అఖిలేశ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు ఎన్. తారాసింగ్ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి కబడ్డీలో సుంకెట్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

మోర్తాడ్, నవంబర్ 22: గోవాలో ఈనెల 19, 20వ తేదీల్లో జరిగిన జాతీయస్థాయి ఆర్‌జీఎఫ్‌లో కబడ్డీ విభాగంలో సుంకెట్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించారు. విద్యార్థులను జడ్పీటీసీ బద్దంరవి, సర్పంచ్ శ్రీనివాస్, గ్రామకమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో సన్మానించి అభినందించారు. జడ్పీటీసీ బద్దంరవి విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సంతోష్, ఎస్ఎంసీ చైర్మన్ గంగాప్రసాద్, టీచర్లు పాల్గొన్నారు.